VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com
# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 11-04-2023 సంపుటి : 04 సంచిక : 195 పేజీలు : 4 వెల : రూ 3-00

# స్కూళ్లకు వచ్చే విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలి: సీఎం జగన్



అమరావతి: విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ (మౌలికవసతులు) కమిషనర్ కాటమనేని భాస్కర్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..

స్కూళ్లకు వచ్చే విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలిసచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ ఇప్పటికే సినర్జీతో ఉందిదీన్ని మరింత సమర్థవంతంగా వాడుకోవాలిపిల్లలు పాఠశాలకు రాని పక్షంలో తల్లిదండ్రులకు మెసేజ్ వెళ్తుందిఅయినా పిల్లలు బడికి రాని పక్షంలో తల్లిదండ్రులను ఆరా తీస్తున్నారుపిల్లలను బడికి పంపేలా అమ్మ ఒడిని అందిస్తున్నాంఇంటర్మీడియట్ వరకూ అమ్మ ఒడి వర్తిస్తుందిఆ తర్వాత కూడా విద్యాదీవెన, వసతి దీవెన ఉన్నాయిఇలా ప్రతి దశలోనూ చదువులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందిఇలా ప్రతి విద్యార్థిని కూడా ట్రాక్ చేస్తున్నాం-అందుకే డ్రాప్‌అవుట్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాకుండా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నాందీనిపై ఎప్పటికప్పుడు సమర్థవంతమైన పర్యవేక్షణ జరగాలివచ్చే విద్యాసంవత్సరంలో విద్యాకానుకపై సీఎం సమీక్షవిద్యార్థులకు పంపిణీచేయాల్సిన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తిచేయాలని సీఎం ఆదేశాలువే 15 నాటికి అన్నిరకాలుగా సిద్ధమవుతున్నామన్న అధికారులు

సబ్జెక్టు టీచర్ల పైనా సీఎం సమీక్ష

పిల్లలకు ప్రతి సబ్జెక్టులోనూ పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకు వచ్చామన్న సీఎందీనివల్ల చక్కటి పునాది ఏర్పడుతుందని, పిల్లల్లో నైపుణ్యాలు మెరుగుపడుతాయన్న సీఎంగతంలో సబ్జెక్టు టీచర్లకు మంచి శిక్షణ ఇవ్వాలని సీఎం ఆదేశాల నేపథ్యంలో సబ్జెక్టు టీచర్లకు బోధనా పద్ధతులపై ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సులు ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సువచ్చే రెండేళ్లపాటు ఈ సర్టిఫికెట్ కోర్సు కొనసాగుతుందన్న అధికారులు1998 డీఎస్సీ అభ్యర్థులకు ఈ వేసవిలో శిక్షణా తరగతులుపిల్లల సంఖ్యకు తగినట్టుగా సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని సీఎం ఆదేశంఇక ప్రతిఏటా కూడా దీనిపై సమీక్ష చేసుకోవాలన్న సీఎం. ఆ మేరకు మార్పులు, చేర్పులు చేసుకోవాలన్న సీఎంపిల్లలకు ఎక్కడా కూడా టీచర్లు సరిపోలేదన్న మాట రాకూడదన్న సీఎంఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాటుపై సీఎం సమీక్ష?సీఎం ఆదేశాల మేరకు జూన్ నాటికి తరగతి గదుల్లో ఐఎఫ్‌పీలు ఏర్పాటు చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్టు అధికారుల వెల్లడిస్కూలు పిల్లలకు టోఫెల్ సర్టిఫికేట్ పరీక్షలపై సీఎం సమీక్ష3 నుంచి 5గ్రేడ్ల ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలుఉత్తీర్ణులైన వారికి టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్6 నుంచి 10 గ్రేడ్ల వారికి జూనియర్ టోఫెల్ పరీక్షలువీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలుమొత్తం మూడు దశల్లో వీరికి టోఫెల్ పరీక్షప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్షజూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్షఈ పరీక్షలకోసం విద్యార్థులను, టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ- కంటెంట్ రూపొందించాలని సీఎం ఆదేశం.విద్యార్థులకు ట్యాబుల పంపిణీ, వారు వినియోగస్తున్న తీరుపై సీఎంకు వివరాలు అందించిన అధికారులుట్యాబులు ఎక్కడ రిపేరు వచ్చినా వెంటనే దానికి మరమ్మతు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎందీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారుచేశామన్న అధికారులు.ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా.. వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్న సీఎం.ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామన్న అధికారులు.సీఎం ఆదేశాల మేరకు పదోతరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్న అధికారులుగత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్న అధికారులు.ఎక్కడా ప్రశ్నపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్న అధికారులు.నో మొబైల్ జోన్స్‌గా పరీక్ష కేంద్రాలను మార్చామని, ఎవ్వరికీ కూడా మొబైల్ అనుమతిలేదని తేల్చిచెప్పిన అధికారులు.ప్రశ్న ప్రత్రాల్లో క్యూ ఆర్ కోడ్ ప్రతీ ప్రశ్నకూ ఇచ్చామన్న అధికారులు.దీనివల్ల ఎక్కడ నుంచి, ఏ సెంటర్ నుంచి, ఏ విద్యార్థికి సంబంధించిన ప్రశ్నపత్రం లీక్ అయ్యిందో సులభంగా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపిన అధికారులు.ఈ చర్యలు కారణంగా ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు జరుగుతున్నాయన్న అధికారులు.ఇంటర్మీడియట్ పరీక్షల్లో కూడా ఇలాంటి చర్యలే తీసుకున్నామన్న అధికారులు.ప్రతి పరీక్షా గదిలో కూడా సీసీ కెమెరాలు పెట్టామన్న అధికారులు.మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలని సీఎం ఆదేశం.ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తిస్థాయిలోచేయాలన్న సీఎం వేయి ప్రభుత్వ స్కూళ్లు అఫిలియేట్ అయ్యాయని, మిగిలిన స్కూళ్లు కూడా చేసేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు

## తెలుగు మహిళా నేత కళ్యాణి అరెస్ట్

### పోలీసుల తీరును ఖండించిన లోకేశ్



విజయవాడ,ఏప్రిల్10 : తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణిని హనుమాన్ జంక్షన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో ఫిబ్రవరి 20న టీడీపీ, వైకాపా మధ్య జరిగిన గొడవలకు సంబంధించి నమోదైన రెండు కేసుల్లో కల్యాణి నిందితురాలిగా ఉన్నారు. దీంతో ఆమెకు ముందస్తు బెయిల్ రాకపోవడంతో అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా హనుమాన్ జంక్షన్‌లోని తన నివాసంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో సోమవారం తెల్లవారుజామున కల్యాణి ఇంటిని ముట్టడించి, అదుపులోకి తీసుకున్నారు. మూల్పూరి సాయి కళ్యాణి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. ఒక మహిళ పట్ల ఇంత దారుణంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చారన్నారు. వైసీపీ నేతల మెప్పు కోసం తప్పుడు కేసులు బనాయిస్తూ, మహిళలని చూడకుండా వేధిస్తున్న ప్రతీ ఒక్కరూ చట్టం ముందు నిలబడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. కళ్యాణికి టీడీపీ అండగా ఉందని, మీకెవరు మద్దతు వస్తారో చూస్తామని లోకేష్ పేర్కొన్నారు.

## విద్యుత్ రంగాన్ని నాశానం చేసిన జగన్

### మిగులు విద్యుత్ రాష్ట్రాన్ని లోటుకు తెచ్చారు

### టిడిపి నేత నక్కా ఆనంద్ బాబు విమర్శలు

బాపట్ల,ఏప్రిల్10 : జగన్‌కు మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని అప్పజెబితే లోటు విద్యుత్‌కు తెచ్చారని డీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు జగన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు.సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చూశారని, ఏపీలో విద్యుత్ వాడుకొని పక్క రాష్ట్రాలకు అమ్మే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. జగన్ విద్యుత్ కొనుగోలులో రూ. 12 వేల కోట్లు కమిషన్ తీసుకున్నారని ఆరోపించారు. మోటర్లకు మీటర్లు పెట్టి రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్నారని, కేంద్ర ఇచ్చే డబ్బులకు సీఎం జగన్ కక్కుర్తిపడి



మోటర్లకు మీటర్లు బిగిస్తున్నారని నక్కా ఆనందబాబు అన్నారు. కమీషన్లు దండుకోవటం కోసం, బినామీలకు దోచి పెట్టడం కోసమే జగన్ పని చేస్తున్నారని విమర్శించారు. ఆదానితో ఒప్పందం చేసుకుని రాష్ట్ర ప్రజల సొమ్ము అప్పజెబుతున్నారని ఆరోపించారు. 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు గాని చార్జీలు పెంచటం గాని లేదన్నారు. దోపిడీకి కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. జగన్ హయాంలో విద్యుత్ రంగంలో ఒక్క సబ్ స్టేషన్ కట్టింది లేదన్నారు. చిన్న చిన్న పరిశ్రమలు బ్రతక లేని పరిస్థితని.. పెద్ద కంపెనీలు రాష్ట్రం విడిచి పారిపోతున్నాయన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు మే 3న శంకుస్థాపన: మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం: భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు మే 3న శంకుస్థాపన చేయనున్నట్లు



ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2,200 ఎకరాల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించనున్నామని చెప్పారు. 24 నుంచి 30 నెలల్లో జీఎంఆర్ సంస్థ నిర్మాణం పూర్తి చేయనుంది తెలిపారు. మంత్రితో పాటు విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలవన్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చారు.

## వైఎస్ వివేకా హత్య కేసు

### దస్తగిరి వాంఙ్మూలం ఆధారంగా విచారణ తగదు

### మరోమారు హైకోర్టులో ఎంపి అవినాశ్ పిటిషన్ దాఖలు

హైదరాబాద్,ఏప్రిల్10: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి మరోసారి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాను వేసిన పిటిషన్‌లో మధ్యంతర దరఖాస్తు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 14న సీబీఐజరిపిన విచారణకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డ్‌ను ఇవ్వాలని కోర్టును వైపీపీ ఎంపీ కోరారు. వివేకా హత్య కేసులో ఇటీవల అవినాష్ రెడ్డిని సీబీఐ ప్రశ్నించింది. ఇప్పటి వరకు



నాలుగుసార్లు సీబీఐ విచారణకు అవినాష్ రెడ్డి హాజరయ్యారు. అయితే హత్య కేసులో విచారణకు హాజరుకాకుండా మినహాయింపు కోసం గతంలో అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే అవినాశ్‌రెడ్డికి మినహాయింపు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తన పిటిషన్‌పై తీర్పు వచ్చేవరకు విచారించకుండా అడ్డుకోవాలన్న ఆయన అభ్యర్థననూ తోసిపుచ్చింది. అయితే తీర్పు వెలువరించేదాకా ఆయన్ను అరెస్ట చేయొద్దని సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి వైఎస్ భాస్కర్‌రెడ్డి పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగనుంది. ఏ4 నిందితుడు దస్తగిరినీ అప్రూవర్‌గా ప్రకటించడాన్ని సవాల్ చేస్తు పిటిషన్ దాఖలైంది. ఇదే అంశంపై ఎం వి కృష్ణారెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటీషన్‌లను కలిపిన్యాయస్థానం విచారణ జరుపనుంది. కాగా.. దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగానే అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను సీబీఐ విచారించింది. దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగా మమ్మల్ని నేరంలోకి నెట్టడం సమంజసం కాదని భాస్కర్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. సీబీఐ చెప్పినట్లుగా

దస్తగిరి స్టేట్మెంట్ ఇస్తున్నారని భాస్కర్ రెడ్డి ఆరోపించారు. కీలక పాత్ర పోషించిన దస్తగిరికి బెయిల్ ఇవ్వటం సరికాదన్నారు. వివేక హత్య కేసులో కీలకంగా ఉన్న ఆయుధాన్ని కొనుగోలు చేసింది దస్తగిరినే అని తెలిపారు. దస్తగిరి బెయిల్ సమయంలోను సీబీఐ సహకరించిందని చెప్పారు. దస్తగిరిపై ఉన్న ఆధారాలను కింది కోర్టు పట్టించుకోలేదని అన్నారు. దస్తగిరికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని భాస్కర్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

## నేను కోర్టుకు హాజరైతే ట్రాఫిక్ ఇబ్బందులొస్తాయ్: కోడికత్తి కేసులో జగన్ పిటిషన్

అమరావతి: 2019 ఎన్నికలకు ముందు సంచలనం సృష్టించిన కోడి కత్తి కేసులో వైకాపా అధినేత, సీఎం జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో జరుగుతోంది.విచారణకు హాజరుకావాలని గత వాయిదాలో మెజిస్ట్రేట్ పేర్కొన్న నేపథ్యంలో తాజాగా జగన్ పిటిషన్ వేశారు. అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని



పిటిషన్‌లో సీఎం కోరారు."రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంది. పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశాలు ఉన్నాయి. కోర్టుకు సీఎం హాజరైతే భద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయి. అడ్వకేట్ కమిషనర్‌ను నియమించి ఆయన సమక్షంలో సాక్ష్యం నమోదు చేయించాలి" అని పిటిషన్‌లో జగన్ అభ్యర్థించారు. ఈ కేసు దర్యాప్తును లోతుగా జరపాలంటూ మరో పిటిషన్‌ను కూడా సీఎం దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఈనెల 13న విచారణ జరుపుతామని ఎన్ఐఏ కోర్టు తెలిపింది.

జగన్ రావాలి.. సాక్ష్యం చెప్పాలి: న్యాయవాది సలీం

పౌరులకు కూడా హక్కులు ఉన్నాయని కోడి కత్తి కేసు నిందితుడి తరఫు న్యాయవాది సలీం అన్నారు. "సీఎం అయినా.. ప్రధాని అయినా రూల్ ఆఫ్ లా పాటించాలి. జగన్ రావాలి.. సాక్ష్యం చెప్పాలి. 13న కౌంటర్ దాఖలు చేస్తాం. జగన్ బాధితుడిగా ఉన్నందున తప్పకుండా కోర్టుకు హాజరుకావాలి" అని న్యాయవాది అన్నారు.

## సుప్రీంకోర్టులో కేఏ పాల్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ: ప్రజాశాంతి పార్టీ నాయకుడు కెఏ పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణ సచివాలయంలో అగ్ని ప్రమాదంపై సీబీఐ విచారణ జరపాలన్న పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ ఘటనపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కేఏపాల్ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన దర్మాసనం.. ఈ ప్రమాదంపై ఎఫ్ఐఆర్ దాఖలైందా అని ప్రశ్నించింది. దేశంలో జరిగే అగ్నిప్రమాదాలపై సీబీఐతో విచారణ జరపమానాలా? అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.కాగా, ఇటీవల తెలంగాణ నూతన సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై కేఏ పాల్? సుప్రీంకోర్టు తలుపు తట్టారు. తెలంగాణ నూతన సచివాలయంలో జరిగింది అగ్నిప్రమాదం కాదని, నర బలి జరిగిందని ఆయన కోర్టుకు తెలిపారు. ఆయనే సొంతంగా వాదనలు వినిపించారు.తన భద్రతను ప్రభుత్వం తొలగించిందని, దీంతో తన జీవితానికి భద్రత ఉందని కేఏపాల్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ. 'మీరొక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి. మీ ఉద్దేశం వేరు. ఒక దానికి మరొక దానికి ముడిపెట్టొద్దు 'అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన వేసిన పిటిషన్ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది.



# సంపాదకీయం

మంగళవారం 11-04-2023

## ముంచుకొస్తున్న ప్లాస్టిక్ ముప్పు

భూతలంపై 70 శాతం జలావరణమే. జల వనరుల్లో దాదాపు 97 శాతం సాగర జలమే. సముద్రాలు సకల జీవరాసులకు నెలవు. భూగ్రహం మీద వెలసిన మహాద్భుతం మహాసముద్ర సృష్టి మాత్రమే. జీవ వైవిధ్యాలకు ఆదరువు, పర్యావరణ పరిరక్షణకు హితవరిగా సముద్రాలు విశ్వ మానవాళికి ఎనలేని సేవలను అందిస్తున్నది. సముద్రుడిని దైవంగా పూజించడం, తన సంతానంగా లక్ష్మి, చందమామలను భావించడం మన సంప్రదాయంలో ఉన్నది. సముద్రాలు సకల జీవరాశుల ఉనికికి, మనుగడకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయి.ప్లాస్టిక్ కాలుష్యం పెరిగితే 2050 నాటికి సముద్రాల్లో చేపల కన్నా ప్లాస్టిక్ కలుష్య వ్యర్థాలు అధికం అవుతాయని అంచనా. సముద్ర జంతువులు ఆహారానికి, ప్లాస్టిక్‌కు తేడా గుర్తించనందున, ప్లాస్టిక్‌ను ఆహారంగా భ్రమపడి తినడం జరుగుతుంది. జీర్ణ కావడానికి అవకాశం లేని ప్లాస్టిక్‌తో జంతువులు చనిపోవడం జరుగుతుంది. చైనా, ఇండోనేషియా దేశాలు అధికంగా 33 శాతం ప్లాస్టిక్ కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర జలాల్లో ప్లాస్టిక్ విచ్ఛిన్నం కావడానికి 400 ఏండ్ల సమయం పడుతుంది.సముద్రాల పరిశుద్ధ జల ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన కనీస బాధ్యత మనందరి మీద ఉన్నది. అనాదిగా సముద్రాలు వ్యాపార విస్తరణలు, ప్రయాణాలు, వస్తు రవాణలు, వర్ష దాతలు, సముద్ర జీవ సంపదలకు నెలవులుగా వినియోగించబడుతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంతో ప్రతి ఏటా ఒక లక్ష సముద్ర జంతువులు చనిపోతున్నాయి. గాలి కాలుష్యంతో వెలువడిన కార్బన్ వ్యర్థాలు సముద్ర జలాల ఆమ్ల స్వభావాన్ని 150 శాతం పెంచుతున్నాయి. దాదాపు 80 శాతానికి పైగా మురికి నీటిని శుద్ధి చేయకుండానే సముద్రాల్లోకి వదిలి వేయడం జరుగుతోంది. చమురు లీకేజీ వల్ల 12 శాతం, నగరాలు / పరిశ్రమల వల్ల 36 శాతం చమురు సముద్ర జలాల్లో కలుస్తున్నది. పడవలు, ట్యాంకర్లు లాంటి రవాణ యంత్రాల వల్ల సముద్రం శబ్ద కాలుష్యానికి లోనై చేపలు, ఇతర జంతువులకు హానిని కలుగజేస్తుంది.సముద్ర జలాల ప్రాధాన్యతను అవగాహన చేసుకునేందుకు ప్రతి ఏటా 'భారత జాతీయ సముద్ర దినం (నేషనల్ మారిటైమ్ డే ఆఫ్ ఇండియా)' పాటించుట 1964 నుంచి జరుగుతున్నది.ఆధునిక మానవుడి అనాలోచిత, స్వార్థపూరిత కార్యాలతో సముద్రాలు కాలుష్య కేంద్రాలుగా మారుతూ, సముద్ర జీవులను, మానవ జాతి ఉనికిని అతి ప్రమాదకర స్థితిలోకి నెట్టుతున్నాయి. సాగర కాలుష్యాల్లో రసాయన, కాంతి, శబ్ద, ప్లాస్టిక్ కాలుష్య రకాలు ఉన్నాయి. సముద్ర కాలుష్యానికి కారణంగా ప్లాస్టిక్, చెత్తా చెదారం, మురికినీరు, సముద్ర తవ్వకాలు, చమురు లీకేజీలు, వ్యవసాయ రంగంలోని పురుగు మందుల వ్యర్థాలు, విషతుల్య రసాయనాలు, గాలి కాలుష్య ఫలిత ఆమ్లత్వం, సముద్ర రవాణ వ్యవస్థలు లాంటివి అతి ముఖ్యమైనవి.కాలుష్యంతో జలాల్లో ఆక్సిజన్ గాఢత తగ్గడం, సముద్ర జీవులు ప్రభావితం కావడం, పగడపు దిబ్బలు విచ్ఛిన్నం కావడం, మానవ ఆరోగ్య దెబ్బతినడం, ఆహార చక్రం కలుషితం కావడం, సముద్ర జీవుల పునరుత్పత్తి విఫలం కావడం లాంటి అవాంఛనీయ ప్రమాదకర మార్పులు ఏర్పడుతాయి.సాగర కాలుష్యానికి ప్రధాన కారణంగా ప్రమాదకర ప్లాస్టిక్ అని గుర్తించబడింది. మానవులు వాడి వదిలేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నేల కాలుష్యానికే కాకుండా సముద్ర జలాలకు చేరి సముద్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నది. జీవ విచ్ఛిన్నం కావడానికి వందల సంవత్సరాలు తీసుకునే ప్లాస్టిక్స్ వల్ల సముద్ర జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 18 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సాగర జలాలను కలుషితం చేస్తున్నాయి. ముఖ్యమైన ప్లాస్టిక్ వ్యర్థాల్లో సింగిల్- యూజ్ ప్లాస్టిక్స్, సిగరెట్ బట్స్, ఆహార పొట్లాలు, ప్లాస్టిక్ బ్రెవరేజ్ బాటిల్స్, ప్లాస్టిక్ బాటిల్ మూతలు, స్ట్రాలు, ప్లాస్టిక్ బ్యాగులు, స్టిరర్స్ లాంటివి వస్తాయి. సముద్ర జలాల్లో 25 ట్రిలియన్ల ప్లాస్టిక్ పదార్థ వ్యర్థ ముక్కలు ఉన్నాయని, వీటిలో 2.69 లక్షల టన్నులు సముద్ర నీటిపై తేలుతున్నాయని,చదరపు కిమీకు 4 బిలియన్ మైక్రో-ఫైబర్ ప్లాస్టిక్స్ సాగర గర్భానికి చేరుతున్నాయని అంచనా వేశారు. సముద్రానికి చేరిన 80 శాతం ప్లాస్టిక్స్ నేల- ఆధార మూలాలైన పరిశ్రమల వ్యర్థాలు, వ్యర్థాల నియంత్రణ సక్రమంగా లేకపోవడం, వ్యక్తులు వదిలిన వ్యర్థాలు, మురికినీరు లాంటివి గుర్తించబడినవి. సముద్ర కాలుష్యంతో ప్రతి యేటా ఒక మిలియన్ సాగర పక్షులు చనిపోతున్నాయి. సముద్ర గర్భంలో ప్లాస్టిక్ బ్యాగులు, లోహ డబ్బాలు, చేపలు పట్టే పరికరాలు, గాజు బాటిళ్లు, బూట్లు, టైర్లు లాంటి అనేక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కొన్ని సముద్ర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరి, ఆ జలాల్లో ప్రాణ వాయువు గాఢత పడిపోవడంతో జీవ మనుగడ సాధ్యపడడం లేదు. ఇలాంటి సముద్ర జలాలున్న ప్రాంతాలను 'డెడ్ జోన్స్' అంటున్నాం. నేడు ప్రపంచ వ్యాప్తంగా 500లకు పైగా డెడ్ జోన్లు ఉన్నాయని అంచనా.సముద్ర కాలుష్యాన్ని అరికట్టే మార్గాలుగా చెత్త నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగించడం (రెడ్యూజ్), తిరిగి వాడుకోవడం (రీయూజ్), ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం తప్పక జరగాలి. ప్రమాదకర ప్లాస్టిక్‌ను నిషేధించడం, అతి ప్యాకేజీలను తగ్గించడం, షాపింగ్‌కు వెళ్లే సందర్భాల్లో స్వంత బ్యాగులను వెంట తీసుకెళ్లడం, పేపర్ బ్యాగులను వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసి వదలడం, మురికి నీటిని సముద్రాలు నదుల్లో కలువకుండా చూడడం లేదా శుద్ధి చేసిన తరువాతనే వదలడం,గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, చమురు లీకేజీలను అరికట్టడం, రేడియోధార్మిక వ్యర్థాలు సముద్ర జలాలను చేరకుండా చూడడం, షిప్/ ట్యాంకర్ల కదలికలను తగ్గించడం, వేస్ట్/రేయిన్ వాటర్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయడం, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ గ్రీన్ ఉత్పత్తులను రూపొందించడం లాంటి చర్యలను తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణలో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రికవర్ మంత్రాలను సదా పాటిద్దాం. సముద్రాలను పరిశుద్ధ దేవాలయాలుగా పూజిద్దాం. మన ఆరోగ్య భవితకు మనమే పునాదులు వేసుకుందాం.

# తన్నుల కోసం క్యూ

### కర్నూలులో వింత ఆచారం

కర్నూలు, ఏప్రిల్ 10, భక్తి అనేది ఓ నమ్మకం. దేవుడి నుంచి మోక్షం పొందేందుకు భక్తులు రకరకాల పూజా కార్యక్రమాలు చేస్తుంటారు. అయితే.. ఇక్కడ మాత్రం పూజారి కాలితో తంతే మోక్షం కలుగుతుందని భక్తుల అపార నమ్మకం. ఆయన కాలి తన్నుల కోసం భక్తులు బారులు తీరుతుంటారు. పూజరితో తన్నించుకోవడం కోసం చిన్నా, పెద్దా, ఉన్నోడు, లేనోడు అనే తేడా లేకుండా అందరూ పోటీ పడతుంటారు. కాలితో తన్నించుకొన్న వారు మోక్షం పొందినట్టుగా భావిస్తుంటారు. అయితే.. ఈ తన్నుడు కథ గురించి తెలుసుకోవాలంటే.. ఏపీలోని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం చిన్నహోతురు గ్రామానికి వెళ్లాల్సిందే. గ్రామంలోని శ్రీ సిద్ధరామేశ్వరస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి. అయితే.. ఈ ఆలయంలో ఏటా ఏప్రిల్ నెలలో రథోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున శివపార్వతులకు ఆలయంలో వైభవంగా కల్యాణం జరిపిస్తారు.ఆ కళ్యాణోత్సవం ముగిసిన తర్వాత.. భక్తులు ఆలయం ముందు వరస క్రమంలో భక్తులు బారులు తీరుతారు. అప్పుడు ఆలయ పూజారి.. స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను నెత్తి మీద పెట్టుకొని ఒక చేతితో త్రిషులం పట్టుకొని.. నాట్యం చేస్తూ గుడి నుంచి బయటికి పరుగెత్తుకుంటూ వస్తారు. వరుస క్రమంలో ఉన్న కొందరి భక్తులను నాట్యం చేస్తూనే కాలితో తన్నుకుంటూ వెళ్తారు. పూజారి కాలితో తన్నిన భక్తులు స్వామివార్లకు పూజలు నిర్వహించి అక్కడి నుంచి వెళ్లిపోతారు. ఇలా తన్నటం వల్ల తమకు మోక్షం జరుగుతుందనే అభిప్రాయాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.మహా యోగి శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి శివుడు భక్తుడు. ఆయన 500 వందల సంవత్సరాలకు ముందే ఒక ఆలయ నిర్మాణం చేపట్టినట్లు చరిత్ర చెబుతోంది. ఆ ఆలయంలో స్వామివార్ల విగ్రహాలతో పాటు ఆయన విగ్రహం కూడా ఏర్పాటు చేసుకొన్నట్లు చెబుతున్నారు. ప్రతి ఏటా కర్ణాటకలోని హంపి వీరుపాక్షి స్వామి రథోత్సవ ఉత్సవాలు ఎలా జరుగుతాయో.. అచ్చం అదే విధంగా చిన్నహోతురులో కూడా మహా యోగి శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి కూడా నిర్వహించే వాడని పూర్వికులు చెబుతున్నారు. అయితే.. ఉత్సవాల చివరి రోజున శివ పార్వతులకు సిద్ధ రామేశ్వర స్వామి కళాణ్యం జరిపించేవారని.. ఆ కళ్యాణంలో స్వామివారి భక్తులు కొన్ని తప్పులు చేయటంతో..

ఆయన కుమారుడు వీరభద్ర స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారట.వీరభద్ర స్వామి ఆలయ పూజారి రూపంలో.. గుడిలో ఉన్న త్రిశూలాన్ని తీసుకొని తల్లిదండ్రుల ఉత్సవ విగ్రహాలను తల మీద ఉంచుకొని ఆగ్రహంతో నాట్యం చేస్తూ భక్తులను తన కాలితో తన్నినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. అలా స్వామి వారి కాలి తన్నులు తిన్న వారికి మోక్షం జరిగిందని భక్తులు అంటున్నారు. దాదాపు 500 ఏళ్లకు ముందు నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని.. తాము ఇప్పటికీ కొనసాగిస్తున్నామని చెబుతున్నారు.పూజారి తన్నుల సేవా కార్యక్రమం ముగిసిన తరువాత స్వామి వార్లకు భక్తులు వసంతోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని గులాబీ రంగు ఉన్న నీటితో జరిపిస్తారు. స్వామివార్ల వసంతోత్సవం ముగిసిన వెంటనే గ్రామస్తులు ప్రత్యేకంగా గ్రామంలో ఏర్పాటు చేసుకొన్న పెద్ద గుంతలలో గులాబీ రంగు నీళ్లు కలుపుకొని వారు కూడా ఆ గులాబీ రంగు నీళ్లతో వసంతోత్సవం జరుపుకొంటారు ఇది సంప్రదాయం అని గ్రామస్థులు చెబుతున్నారు.

# ఎదురు తిరుగుతున్న సొంత సామాజిక వర్గం

కర్నూలు, ఏప్రిల్ 10, అధికార వైసీపీ మాత్రం రెడ్డి సామాజికవర్గం నేతలతోనే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తుంది. సొంత సామాజికవర్గం కావడంతో జగన్ వారిని దూరంగా పెట్టడం, అన్ని పదవులకూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంటూ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో రెడ్డి సామాజికవర్గంలో అసంతృప్తి నెలకొందనే చెప్పాలి. పదవులు, నామినేటెడ్ పనులు కూడా వారికే దక్కుతుండటంతో డబ్బులు పోగొట్టుకుని, జగన్ ను కష్టపడి గెలిపించినా ప్రయోజనం లేదని ఆ సామాజికవర్గంలో అసంతృప్తి ఎక్కువగా కనపడుతుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ముగ్గురు రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలే క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటం కూడా చర్చనీయాంశమైంది ఇక తాజాగా మరో రెడ్డి గారు తన అసంతృప్తి గళాన్ని విప్పారు. కర్నూలు జిల్లా ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్‌కు అనుభవం లేదన్నారు. రెండోసారి ముఖ్యమంత్రిని చేస్తేనే ఆయనకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని వ్యాఖ్యానించారు. కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్న మాట వాస్తవమేనని సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. ఇది అసంతృప్తి గళమేనని కొందరు అంటున్నారు. కానీ యధాలాపంగా చేసిన వ్యాఖ్యలను పట్టుకుని రాద్ధాంతం చేస్తున్నారని సాయిప్రసాద్ రెడ్డి అనుచరులు అంటున్నారు. నిజానికి సాయిప్రసాద్ రెడ్డి సోదరులు ముగ్గరు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఉన్నారు. ఒకే ఇంటికి చెందిన మొత్తం ముగ్గరు ఎమ్మెల్యేలున్నా తమకు మంత్రి పదవి ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, గుంతకల్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిలు ఒక తల్లికి పుట్టిన సోదరులు. ముగ్గరు కూడా రాయలసీమలో ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ వారెవ్వరకీ మంత్రి పదవి ఇవ్వకపోవడంపై అసంతృప్తి ఉందని చెబుతున్నారు. అందుకే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరోవైపు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయడం వంటివి కూడా ఎమ్మెల్యేలకు మింగుడు పడటం లేదంటున్నారు. ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా జగన్ మార్చారని కూడా ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఆదేశం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వస్తుండటంతో నియోజకవర్గాల్లో పార్టీ నేతలు కూడా ఎమ్మెల్యేలను లెక్కచేయడం లేదని చెబుతున్నారు. అందుకే ఎమ్మెల్యేల్లో అసంతృప్తి నెలకొందని అంటున్నారు. అందుకే కాస్త బలమున్న రెడ్డి సామాజికవర్గం నుంచే ఈ రకమైన కామెంట్స్ వినపడుతున్నాయంటున్నారు.

# అడ్డంగా బుక్కయిన ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి ఏప్రిల్ 10 ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అడ్డంగా బుక్కయ్యారు. సోషల్ మీడియాను బాగా వాడుకోండని.. చాలా యాక్టివ్‌గా ఉండాలని ఏప్రిల్-3న జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో పదే పదే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెబితే.. అదే సోషల్ మీడియాకు మంత్రి దొరికిపోయారు. బాబోయ్.. ఆ వీడియోలోని మాటలు గానీ మీరు విన్నారో బొత్స ఇంత ఫ్రస్టేషన్‌తో ఉన్నారేంటో అని అవాక్కవుతారేమో. ప్రస్తుతం నెట్టింట్లో బొత్స వీడియో ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. వీడియోలో ఆయన అన్న మాటలను విన్న సొంత పార్టీ నేతలు, కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలా ఈయన ఒక్కరే కాదండోయ్.. ఏప్రిల్-3 నుంచి చాలా మంది మంత్రులు, ఇక ఎమ్మెల్యేలు అయితే లెక్కలేనంత మంది బుక్కయిపోయారు. ఇంతకీ బొత్స ఏం మాట్లాడారు..? ఏ సందర్భంలో ఆయన ఇలా మాట్లాడాల్సి వచ్చిందనే విషయాలను పరిశీలిస్తే ..మంత్రి బొత్స ఇప్పుడు విజయనగరంలో పర్యటిస్తున్నారు. మంత్రిగారొచ్చారు కదా తమ సమస్యలు చెబితే పరిష్కరిస్తారని స్థానిక నేతలు భావించారు. ఒకరిద్దరు సమస్యలు చెప్పగా ఆయన కాస్త పాజిటివ్‌గానే రియాక్ట్ అయ్యారు. అనంతరం ఒకరిద్దరు శృంగవరపుకోట నేతలు ఏకంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పైనే ఫిర్యాదు చేయడానికి వచ్చారు. అసలు సమస్య ఏంటో కనీసం వినకుండానే ఒక్కసారిగా మంత్రి రెచ్చిపోయారు. 'ఏంట్రా.. నీ బాధ.. యూజ్‌లెస్ ఫెలో' అంటూ బొత్స ఊగిపోయారు. 'హేయ్.. ఉంటే ఉండు లేకుంటే పో.. ఏం తమాషాలు చేస్తున్నావా..?. ఏం మాట్లాడుతున్నావ్.. హా ఏం మాట్లాడుతున్నావ్.. నీకేమైనా అర్థం అవుతోందా లేదా..? అర్థం చేసుకో సరేనా' అంటూ తన నోటికి పనిచెప్పారు మంత్రి. అవతలి వ్యక్తి..' అది కాదు సార్ మా బాధలు చెప్పుకోవడానికి వచ్చాం' అని చెప్పినప్పటికీ మంత్రి మాత్రం అస్సలు ఆయన పట్టించుకుంటే ఒట్టు. ' అసలేంట్రా.. నీ బాధ.. బాధలు నీకేనా మాకు ఉండవా..? అడిగేవాళ్లు లేరని తమాషాలు చేస్తున్నావా..? ఉంటే ఉండు లేకుంటే పో.. (వేలి చూపించి హెచ్చరిస్తూ) యూజ్‌లెస్ ఫెలో. ఒక్కొక్కరికి పెరిగిపోతోంది.. అంతా చూస్తున్నా.. ఇలానే ప్రవర్తించేంది. నువ్వేం పోటుగాడివి అనుకున్నావా.. వీళ్లందరికీ (అక్కడనున్న నాయకులను చూపిస్తూ) రాజకీయాలు చేయడానికి రాదా.. లేకుంటే చేతకాదా..?. హేయ్.. ఎవరక్కడ కెమెరాలు తీయ్.. ఎందుకు వీడియో తీస్తున్నావ్..' అని బొత్స ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఒకానొక సందర్భంలో కారు దిగి.. ఆ నేతను కొట్టేంతలా ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి. మంత్రి బొత్స- వైసీపీ నేత మధ్య జరిగిన ఈ రచ్చ తాలుకూ వీడియోను చూసిన పార్టీ శ్రేణులు కంగుతిన్నాయి. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.మొత్తానికి చూస్తే.. బొత్స వ్యవహారంతో ఇప్పుడు సోషల్ మీడియా షేక్ అవుతోంది. ఇప్పటికే ఈ వీడియో రచ్చ అధిష్ఠానం పెద్దలకు చేరి, అక్కడ్నుంచి ఫోన్ కాల్స్ వచ్చి ఉన్నా పెద్దగా ఆశ్చర్యపోనక్కర్లేదేమో. కాలం మారిపోయింది.. ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయన్న విషయం, అంతకుమించి సోషల్ మీడియా కాలమని తెలుసుకుని, ముఖ్యంగా నలుగురిలో ఉన్నప్పుడు కాస్త ఆచి తూచి మాట్లాడితే మంచిదని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఫైనల్‌గా అటు వైసీపీ అధిష్ఠానం నుంచి.. ఇటు బొత్స నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో వేచి చూడాల్సిందే మరి.

# మోటర్లకు మీటర్లు రైతులకు ఉరితాడు

### పెంచిన విద్యుత్ చార్జ్ లు తగ్గించాలనీ టీడీపీ డిమాండ్

కౌతాళం రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జ్ లు తగ్గాలంటే తుగ్లక్ పాలన నడుపుతున్న జగన్ మోహన్ రెడ్డి దిగిపోవాలని , మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాడు విద్యుత్ బదులు 50వేల కోట్ల భారం రైతులపై పడిందని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు. వారు తెలుగు దేశం పార్టీ ఆదేశాలు మేరకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప తెలుగు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు జిల్లా

కార్యనిర్వాహక కార్యదర్శి కొట్రెష్ గౌడ్ ఆధ్వర్యంలో కౌతాళం లో కరెంట్ ఆఫీసు దగ్గర పెంచిన విద్యుత్ చార్జ్ లు తగ్గించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఆనంతరం ఏ ఈ నరసన్న కు వినతి పత్రాన్ని అందజేశారు. టీడీపీ ప్రభుత్వము సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మంజు కాశివిశ్వనాథ్, టిప్పు సుల్తాన్, చుడి శివమూర్తి, డా. రాజానంద్, బాపురం వెంకటరెడ్డి,దొడ్డనగౌడ్, యస్సి సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు,ఉరుకుంద సురేంద్ర, చిరుతపల్లి శివప్ప గౌడ్,మైనారిటీ జిల్లా కార్యదర్శి రహిమాన్,ఏరిగేరి బసవరాజు,కామవరం నబి, యస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు . వీరేష్,ఉమేష్ గౌడ్, రామచంద్ర, నరసప్ప, ఈరన్న, డేవిడ్ రమేష్, రౌడూర్ ఈరన్న, చుడి సురేష్, మల్లేష్, ఐటీడీపి మంజునాథ్, చెన్నకేశవ మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఉత్తరాంధ్రపై కేసీఆర్ నజర్

విశాఖపట్టణం, ఏప్రిల్ 10, బీఆర్ఎస్ విస్తరణపై సీఎం కేసీఆర్ స్పీడ్ పెంచారు. అన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్ శాఖలను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందులో భాగంగా ఏపీపై కేసీఆర్ నజర్ వేశారు. ఇప్పటికే ఏపీలో బీఆర్ఎస్‌ను విస్తరించిన కేసీఆర్.. పార్టీ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను నియమించారు. ఇప్పుడు ఏపీలోని ఉత్తరాంధ్రపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది.ఉత్తరాంధ్రలో మూడు రోజుల పాటు తోట చంద్రశేఖర్ పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనుంది. ఈ సమ్మేళనాల్లో చంద్రశేఖర్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని చెబుతున్నారు. పలు పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్‌లో చేరుతారని చెబుతున్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మద్దతుగా బీఆర్ఎస్ భారీ ర్యాలీ నిర్వహించనుంది.ఆర్కే బీచ్ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నేతలతో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొననున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేతలు సమావేశం నిర్వహించనున్నారు. శనివారం మధ్యాహ్నం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న చంద్రశేఖర్.. అక్కడ నుంచి సిరిపురం పుడా పార్క్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్రకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. వరుస కార్యక్రమాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రధాన కూడళ్లలో బీఆర్ఎస్ జెండాలు వెలిశాయి.ఉత్తరాంధ్ర నేతలు, కార్యకర్తలతో తోట చంద్రశేఖర్ సమావేశం కానున్నారు. అలాగే సోమవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నిర్వహించనున్న ర్యాలీలో పాల్గొననున్నారు. ముందుగా ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పలుమార్లు కేసీఆర్ వ్యతిరేకించారు. పలు బహిరంగ సభల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్రంలో బీఆర్ఎస్ అనుకూల ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వపరం చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఇటీవల మంత్రి కేటీఆర్ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాని మోదీకి లేఖ రాశారు. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ చెప్పారు.

# కాణిపాకంలో ఇంటి దొంగలు



తిరుపతి, ఏప్రిల్ 10, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వరసిద్ధి వినాయకుని దేవస్థానంలో దొంగలు పడ్డారు. భక్తుల కోసం సిద్ధం చేసే అన్నప్రసాదం సామాగ్రి దొంగతనానికి గురికావడం అందరినీగ్భ్రాంతికి గురిచేసింది. ఇందులో ఇద్దరు వంట సిబ్బంది, మరో ఇద్దరు సహాయకుల పాత్ర ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత కొంత కాలంగా నిత్య అన్నదానానికి ఉపయోగిస్తున్న సామాగ్రి చోరీకి గురవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆలయ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టడంతో నిర్ధారణ అయింది.దీంతో ఆలయ ఈవో ఆకస్మికంగా తనిఖీ చేసి ఇంటి దొంగల గుట్టును రట్టు చేశారు. ఈ తనిఖీల్లో 25 బస్తాల బియ్యం, 2 బస్తాల కందిపప్పు, 10 డబ్బాల వంట నూనె, మిరపకాయలు తదితర వంట వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈవో తనిఖీల్లో రెండు జింక చర్మాలు కూడా లభ్యం కావడం కలకలం రేపుతోంది. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో పనిచేస్తూ ఇలాంటి పనులు చేయడమేంటని వంట సిబ్బందిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలోనూ కాణిపాకం ఆలయంలో చోరీ జరిగింది. కాణిపాక ఆలయం పునః నిర్మాణం పూర్తయ్యాక ఆలయ కుంభాభిషేకం రోజున స్వామి విగ్రహాన్ని అలంకరించేందుకు బంగారు విభూతి పట్టీని ఓ భక్తురాలు విరాళంగా ఇచ్చారు. వేలూరు గోల్డెన్ టెంపుల్‌కు చెందిన నారాయణి శక్తి అమ్మణ్ ఈ బంగారు విభూదిపట్టీని స్వామివారికి కానుకగా ఇచ్చారు. విభూదిపట్టీ విలువ రూ. 18 లక్షలు. ఈ విభూది పట్టీని స్వామివారి కుంభాభిషేకం సందర్భంగా గతేడాది ఆగస్టు 21 వ తేదీన స్వామివారికి అలంకరించారు. ఆ తర్వాత రోజు నుంచి అది కనిపించడం లేదు. విరాళమిచ్చిన భక్తురాలు తనకు రశీదు ఇవ్వలేదని అధికారులను సంప్రదించడంతో పట్టీ కనిపించడం లేదన్న విషయం బయట పడింది.విభూదిపట్టీ మాయంపై భక్తురాలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. విషయం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి రావడంతో దీనిపై విచారణ జరిపిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో ఆ ఆభరణం గురించి ఆరా తీయడం ప్రారంభించారు. ఈ క్రమంలో 45 రోజుల తర్వాత ఆలయ యాగశాలలో విభూదిపట్టీ ప్రత్యక్షమైంది. అయితే ఇన్ని రోజులు స్వామివారి వెండి విభూతి పట్టీ ఎక్కడుంది ? దాన్ని ఎవరు దొంగిలించారు ? యాగశాలకు ఎలా చేరింది ? అనే అంశంపై విచారణ జరిపారు. అయినా దొంగలేవరో తేలలేదు. ఈ క్రమంలో మరోసారి ఇంటి దొంగలు చేతివాటం ప్రదర్శించటం చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై అధికారులు విచారణ జరిపిస్తున్నట్లు తెలిసింది.

# లారీ, బొలెరో ఢీ?కారు డ్రైవర్ మృతి


విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు జాతీయ రహదారిపై వినాయకుడు గుడి దగ్గర లారీని బొలెరో వాహనం ఢీకొంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో కారు ప్రమాదం జరిగింది. తిరువూరు నుండి జి కొండూరు కారులో ఐదుగురు వ్యక్తులు వస్తున్నారు. ప్రమాదంలో జి కొండూరు గ్రామానికి చెందిన కారు డ్రైవర్ పజ్జురు పద్మనాభరావు (30) సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

# కొందరి వాడులా మారుతున్న ధర్మాన

శ్రీకాకుళం, ఏప్రిల్ 10, అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉండే ధర్మాన ఇప్పుడు కొందరివాడిగా మిగిలిపోయారా అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మగవాళ్లు పోరంబోకులని వ్యాఖ్యానించిన ధర్మాన దీనిపై దుమారం రేగుతుందని తెలియనంత తెలివితక్కువ పొలిటీషియన్ కాదు. కాకపోతే ఏదో ఒక రూపంలో తన మాటలు, తన చేతలు నేటి ట్రెండ్ కు అనుగుణంగా వైరల్ అవ్వాలని కోరుకుంటున్నారో ఏమో గానీ ఈ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోలేదు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఆచీతూచి పద్ధతిగా మాట్లాడే ధర్మాన ఇప్పుడు నోరు జారుతు న్నారు. ఆసరా సభల నుంచి మహిళలు బయటకు వెళ్లకుండా గేట్లకు తాళాలు వేయించడం.. వారి కోసం వచ్చిన ఆటోలు తీయవద్దని చెప్పడం.. ధర్మాన స్టైల్ కానేకాదు. పెద్దసభ జరిగినపుడు కొంతమంది మధ్యలోనే వెళ్లిపోతారని, అంతమాత్రాన పెద్దగా చూడాల్సిన అవస రం లేదని, తన నియోజకవర్గంలో మనుషులు కాబట్టి తాను చనువుగా మాట్లాడానని ధర్మాన చెప్పుకొచ్చారు. అటువంటపుడు పత్రికల్లో ఆ కథనాలు వస్తే విమర్శించకుండా ఉండాల్సింది. ధర్మాన చనువుతోనే ఏకవచ నంతో పిలిచినా, మగవారిని పోరంబోకులన్నా, అది తన నియోజకవర్గం ప్రజల మీద తనకు ఉన్న హక్కు అని భావించవచ్చు. కానీ రోకు ఉన్న అమ్మ రోకట్లో తల పెట్టి దంచినా ఏమీ అనదన్న సామెత శ్రీకాకుళం లో ఉంది. అలా ధర్మాన మీద మోజు ఉంటే మనవాడేనని జనం ఫీలవుతారు. కానీ ఇప్పుడు ధర్మాన పట్ల ప్రజల్లో ఆ మోజు లేదు. ఈ విషయం ధర్మా నకు కూడా తెలుసు. అయినా కూడా నోరు జారుతు న్నారంటే ఆయన పూర్తిగా ఫ్రస్టేషన్లో ఉన్నారని అర్థం. అది పార్టీ వల్లా.. అధినేత వల్లా అనేది తెలియాల్సి ఉంది. ధర్మాన అంటే అభివృద్ధికి చిరునామా అని భావించి 2019 ఎన్నికల్లో ఆయన్ను ప్రజలు గెలిపించారు. కానీ నాలుగేళ్లలో నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ ఒక్క అభి వృద్ధి కార్యక్రమం కూడా జరగలేదు. కానీ ధర్మాన ప్రసాదరావు మాత్రం జగన్మోహనరెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత జిల్లావ్యాప్తంగా నిధుల వరద పారిందని, వంశధార ఎత్తిపోతలకు సైతం నిధులు వచ్చేశాయని ప్రతి సభ లోనూ చెబుతున్నారు. అలాగే జగన్మోహనరెడ్డే లేకపోతే రాష్ట్రంలో ప్రజలు ఏమైపోయేవారో అన్నట్టే సెలవిస్తున్నారు. కానీ వాస్తవానికి ఆయన అంతరంగం అది కాదేమోనన్న భావన కలుగుతోంది. జనాన్ని మభ్య పెట్టగలమేమో గానీ అంతరాత్మకు సమాధానం చెప్పుకోలేమన్న భావన ఆయనలో ఉందేమో అనిపిస్తుంది. కొన్నాళ్లు నిధుల లేమి, మరి కొన్నాళ్లు కార్పొరేషన్ జనరల్ ఫండ్ పనులకు శంకుస్థాపన చేసినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, అంతకుముందు పనులకు ప్రభు త్వం బిల్లులు చెల్లించకపోవడం, కార్యకర్తలు చేసిన పనులకు ఇంత వరకు సొమ్ములు రాకపోవడం వంటివి ధర్మానలో పార్టీ పట్ల నిరాసక్త తకు కారణమని కొంతమంది చెబుతున్నారు. సొంత పార్టీలో ఉంటూ విమర్శించలేక, మంత్రిగా ఉంటూ పనులు చేయించుకోలేక, ఆ విష యం బయటకు చెప్పుకోలేక ధర్మాన ఫ్రస్టేషన్లో పడ్డారని విశ్లేకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యేలకు ఎన్నికలపై దిశానిర్దేశం చేసేందుకు ముఖ్య మంత్రి అమరావతిలో సమావేశాలు నిర్వహిస్తే వరుసగా మూడు సమా వేశాలకు ధర్మాన గైర్హాజరయ్యారు. అదేమంటే పార్టీని, జగన్ నాయ కత్వాన్ని సభల రూపంలో జనంలోకి తీసుకువెళుతున్నానని, అంత కంటే ముఖ్యమంత్రి నిర్వహించే వర్క్ షాపులు పెద్దవి కావన్న భావన ఆయనలో ఉన్నట్లు తెలుస్తోంది. 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్ర మాన్ని రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం వైకాపా ప్రారంభించింది. కానీ శ్రీకా కుళం నియోజకవర్గంలో దానికి దశ, దిశ నిర్దేశించడానికి ధర్మాన ప్రసాదరావు అందుబాటులో లేరు. రెండు రోజుల క్రితమే హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆయన తనయుడు రామ్ మనోహర్నాయుడు కూడా విశా ఖలో ఉన్నారు. ప్రతి కార్యక్రమానికి ఒక కమిటీని నియమించి క్షేత్ర స్థాయి నుంచి అందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకునే ధర్మాన 'మా నమ్మకం నువ్వే జగనన్న'కు ఎటువంటి డైరెక్షన్లు ఇవ్వలేదు. ఒక కులం కోసం ఇతరులకు దూరం తాను గెలిచినా ఓడినా కొత్తగా వచ్చేది ఏమీ లేదని పేర్కొంటున్న ధర్మాన ఇప్పటికీ ఓటు బ్యాంక్ కోసం రాజకీయాలు చేయాల్సి రావ డం విడ్డూరం. ఆయన గెలుపు ఓటములకు అతీతుడు. అయినా కూడా ఓ వర్గానికి దగ్గర కావాలని ఇటీవల తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఫలితంగా మిగతా సామాజికవర్గాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటు న్నారు. నగరంలో కళింగకోమట్లు తనకు ఎప్పుడూ పూర్తిస్థాయిలో ఓట్లే యడం లేదని భావించిన ధర్మాన ఇటీవల వారి మనసు గెలుచు కోవడానికి ఆపసోపాలు పడుతున్నారు. మార్కెట్లో కళింగ కోమ ట్లంతా తనకు వ్యతిరేకంగా ఉన్నారని తేలిన తరువాత కొత్తవారిని తన వెనుక తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక సన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ ఇంటికి నలుగురు కళింగకోమట్లను వెంటబెట్టుకుని ఫిబ్రవరి 27న మంగువారితోటకు వెళ్లారు. ఆ డివిజన్లో తెలుగుదేశం పార్టీలో ఉన్న కళింగ కోమట్లు సైతం ధర్మాన అభిమానులే. అది కాకుండా పార్టీ క్యాడర్ ఉండనే ఉంది. వీరందరినీ కాదని కేవలం కళింగ కోమట్లకు మాత్రమే పిలుపు రావడంతో ఆ డివిజన్లో ధర్మాన కోసం దెబ్బలు కాసిన క్యాడర్ గుర్రుగా ఉంది. ఆ తరువాత వారం కేబుల్ ఆపరేటర్ తంగుడు రాజు ఇంటికి కూడా వెళ్లి కళింగ కోమట్లకు తాను ఫ్రెండ్లీ అని ధర్మాన చెప్పుకొ చ్చారు. దీంతో నగరంలో కళింగ కోమట్లు తప్ప మిగతా కులాలు లేవా... తాము ధర్మాన శ్రేయోభిలాషులం కాదా అన్న చర్చ మొదలైంది. ఈ విష యం కూడా ధర్మానకు తెలుసు. అయినా కూడా ఆయన కళింగకోమ ట్లను కలవడానికి వెనుకడుగు వేయడం లేదు. డబ్బులు ఉన్న కోమట్లకు ఫోన్ చేసి ఆత్మీయ సమావేశాలు పెట్టమని చెబుతున్నారట. అయితే పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో తమను ఇబ్బంది పెట్టకండంటూ చాలామంది తప్పించుకు తిరుగుతున్నట్లు భోగట్టా. అధికార పార్టీ పరిస్థితి కళింగకోమట్లలో ఇలా దిగజారిపోయింది. ప్రతిపక్షంలో ఉ న్నపుడు కనీసం ఒక 12మంది కళింగకోమటి నేతలు వ్యాపారాలను పక్కనపెట్టి ధర్మాన కోసం తెగించి పని చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కళింగ కోమట్లలోనూ అసంతృప్తి కళింగకోమట్లకు ఎన్నికల ముందు జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని టీడీపీ కళింగకోమటి నేత కోరాడ హరి గోపాల్ ధ్వజమెత్తడంతో డ్యామేజ్ కంట్రోల్ కోసం కళింగకోమటి నేతలు సూరిబాబు, కోణార్క్ శ్రీనుల నేతృత్వంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు విశాఖ మధురవాడలో జరిగిన ఒక సమావేశానికి ఉత్త రాంధ్ర ఇన్చార్జి వైవీ సుబ్బారెడ్డి వస్తున్నారని తెలుసుకుని ఆయన ముందు తమ డిమాండ్లను ఉ ంచుదామని ఇక్కడి నుంచి బయలుదేరారు. కానీ అక్కడికి వెళ్లిన తరువాత సుబ్బారెడ్డి కళింగకోమట్ల సత్రం కోసం కొండపైన స్థలం ఇవ్వమని, కింద ఎక్కడో కట్టుకోండంటూ సెలవి చ్చారట. ఇక మిగిలిన డిమాండ్లు వినకుండానే ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి వచ్చిన తరువాత మాట్లాడదామంటూ పంపించేశారని స్వయంగా కళింగకోమటి నేతలే చెబుతున్నారు. మార్కెట్లో పూర్తిగా ధర్మాన పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దానికి కారణాలను అన్వే షించకుండా కార్యవర్గాన్ని మార్చేద్దామన్న భావనకు కొందరు వచ్చారు. ప్రస్తుతం ఉన్నవారిని తీసేసి కొత్తగా హోల్సేల్ వర్తకుడు కోరాడ గోవింద్ (ప్రియా గోవింద్ కు పగ్గాలు అప్పగించాలని చూశారు. కానీ మార్కెట్లో కొత్త నాయకత్వం ఇప్పుడు ధర్మాన వెనుక వెళ్లేందుకు సిద్ధంగా లేదు. ప్రస్తుతం ఉ న్నవారు పార్టీ మార కుండా ఉండడమే గొప్పన్న సంకేతాలు వెళ్లాయి. 2019లో ధర్మాన గెలిచిన తరువాత మంత్రి పదవి దక్కనంత వరకు ఆయన మీద ప్రజలకు సానుభూతి ఉండేది. ప్రస్తుతం అదీ కనిపించడం లేదు. ధర్మాన కూడా 2024లో గెలిచే పరిస్థితి లేదని భావించారో ఏమో అందరినీ దూరం పెడుతూ వస్తున్నారు. ఆయన వ్యవహారశైలిని కేడర్ జీర్ణించుకోలేకపోతుంది.

## బడుగుల అండ మహాత్మ జ్యోతిరావు పూలే

-నేడు ఆయన జయంతి



కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు. స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి.. ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త. బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు? మహాత్మా జ్యోతిరావు పూలే. భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 133 ఏళ్లయినా.. బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం? ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతోంది. ఇవాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా.. పూలే సేవలను దేశం స్మరించుకుంటోంది. మహాత్మా జ్యోతిరావు పూలే. సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ.. స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి.. దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు. అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నా.. ఆఖరికి చదువుకునేందుకు పరిస్థితులు సహకరించకున్నా.. అన్నీ తట్టుకుని.. అందరి కోసం జీవితం అంకితం చేశారు పూలే. వెనకబడిన కుటుంబంలో పుట్టి.. చిన్నప్పటి నుంచే కష్టాలు ఎదుర్కొన్న పూలే.. సత్య శోధక్ సమాజ్ పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేశారు. బలహీన వర్గాల తరపున పోరాడారు. వారికి అన్ని హక్కులూ అందాలని గొంతెత్తారు. పూలే బాల్యం కష్టాలతో మొదలైంది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో.. 1827 ఏప్రిల్ 11న పూలే పుట్టారు. 9 నెలల వయసులోనే పూలే తల్లి చిమన చనిపోయారు. తండ్రి గోవిందరావు ఇంకో పెళ్లి వద్దనుకోవడంతో నర్సు సంరక్షణలో పెరిగారు. ఇబ్బందుల మధ్యే.. ప్రాథమిక విద్య పూర్తి చేశారు. చివరికి చదువు మానేసి తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడ్డారు. 12 ఏళ్ల వయసులోనే.. సావిత్రీబాయితో పూలే వివాహం జరిగింది. అప్పటి వరకు.. బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ పెరిగిన పూలే.. పెళ్లి తర్వాత అందరి సంక్షేమం కోసం ఇంటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టారు. సమాజంలో మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పూలే పని చేశారు. భార్య సావిత్రీబాయికి చదువు చెబుతూ.. మహిళా విద్య కోసం పోరాటం మొదలు పెట్టారు. ఆమె కూడా సహకరించడంతో.. పూలే మరింతగా జనాల్లోకి వెళ్లారు. 1848లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఇలాంటిది.. దేశంలో ఇదే మొదటిదని కొందరంటారు. ఇక.. అగ్రవర్ణానికి చెందిన స్నేహితుడి ఇంట్లో పెళ్లికి వెళ్లి.. అవమానానికి గురైన పూలే.. ఆ సందర్భం నుంచి బలహీన వర్గాల తరపున పోరాటానికి సిద్ధమయ్యారు. కుల, మతాకు అతీతంగా.. ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలంటూ గొంతెత్తారు. పూలే పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాలనుంచి మెల్లగా మద్దతు పెరిగింది. ఇదే ఉత్సాహంతో.. 1851లో అమ్మాయిల కోసం పెద్ద స్కూల్ ఏర్పాటు చేశారు. గణితం, చరిత్ర, జాగ్రఫీ బోధిస్తూ? ప్రపంచంపై అవగాహన కల్పించారు. ఇలాంటివే మరిన్ని స్కూళ్లు ఏర్పాటు చేసి బాలికల విద్య కోసం వీలైనంతగా కృషి చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే? వితంతువుల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. గర్భవతులుగా ఉన్న వితంతువుల కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. భార్య సావిత్రీబాయితో కలిసి.. అంటరానితనం రూపుమాపేందుకు జనంలో చైతన్యం పెంచారు. జీవితాన్ని పూర్తిగా బడుగుల పోరాటానికే అంకితం చేసిన పూలే దంపతులకు.. పిల్లలు లేరు. వితంతువుల కోసం ఏర్పాటు చేసిన సేవా కేంద్రం నుంచే ఓ శిశువును దత్తత తీసుకున్నారు. ఆ బాబు డాక్టర్ చదువు పూర్తి చేసి పూలే దంపతులు చూపిన మార్గంలోనే సమాజ సేవ చేశారు. ఒంట్లో శక్తి ఉన్నంత వరకు పేదల సంక్షేమానికి పాటుపడిన మహాత్మా పూలే.. 1888 జూలైలో అనారోగ్యంతో మంచాన పడ్డారు. రెండేళ్ల తర్వాత.. ఆరోగ్యం విషమించడంతో.. 1890 నవంబర్ 28న కన్నుమూశారు.

## రాజకీయ విమర్శలతో అడుగుపడని పోలవరం

కేంద్రాన్ని నిలదీయంలో అన్ని పార్టీలు విఫలం

అమరావతి,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ): రాష్టర విభజన తరవాత 9 ఏళ్ల విలువైన పూర్తి కాలం గడచిపోతయింది. అయినా పోలవరం నిర్మాణంలో అధికారం చేపట్టిన రెండు పార్టీలు దీనిని పూర్తిగా విస్మరించాయి. పరస్పర విమర్శలతో కేంద్రాన్ని నిలదీయడంలో టిడిపి, అధికార వైసిపిలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉ న్నాయి. పోలవరం విషయంలో కీలకమైన కేంద్రాన్ని నిలదీసే విషయాన్ని పక్కన పెట్టి గత, ప్రస్తుత ప్రభుత్వాల కోణంలోనే విమర్శలు గుప్పిస్తే ఉ పయోగం ఏమిటన్నది గుర్తించడం లేదు. టిడిపి,వైసిపిలు పరస్పర విమర్శలతో అసలు సమస్యను పక్కన పెట్టాయి. నిజానికిది ఎ.పి రాజకీయాలలోనే ఇది అత్యంత సంక్లిష్టమైన అంశం. బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఐక్య అవగాహన, ఉద్యమాలు ఉమ్మడి పోరాటం పెరుగుతున్న కొద్దీ వచ్చే ఎన్నికలలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం బిజెపికి పెద్ద సవాలు కానుంది. నిరంకుశ కార్పొరేట్ మతతత్వం, అదానీ కుంభకోణాలు, రాహుల్ అనర్హత వేటు వంటి వాటిపై అనేక రూపాల్లో వ్యక్తమవుతున్న నిరసనలను బిజెపి పట్టించుకునే ధోరణిలో లేదు. దక్షిణాదిన కాలూనడం బిజెపికి ఎప్పుడూ సవాలుగానే వుంది. ఇకపోతే బిజెపి విధానాలపై టిడిపి కూడా విమర్శలు చేయకుండా మళ్లీ మిత్త్వం నెరిపేందుకు సిద్దంగా ఉంది. పవన్ కళ్యాణ్తో చంద్రబాబుకు అవగాహన వుందనీ, జనసేన సీట్ల వరకూ చెప్పి బిజెపి విషయం తనకు వదిలేయమని ఆయనకు చెప్పారని టిడిపి కీలక నాయకులు చెబుతున్నారు. ఇటీవల బిజెపి అధ్యక్షుడు నడ్డా టిడిపి గురించి సానుకూల సందేశాలిచ్చారు. ఈ మధ్యలో ముఖ్యమంత్రి జగన్ ఒకటికి రెండు సార్లు ఢిల్లీ వెళ్లి అమిత్ షా తో సహా కేంద్ర మంత్రులను కలసి వచ్చారు. రాష్ట్ర సమస్యలపై కేంద్రాన్ని అడిగారని వార్తలు వచ్చాయి. జగన్ ఎంత సానుకూలంగా ఉన్నా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపేది లేదనీ కేంద్రమంత్రులు చెప్పారు. జగన్ ప్రభుత్వం ఎంత సానుకూలంగా చిత్రించినా పోలవరం సహా ఏ సమస్యపైనా కేంద్రం అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం లేదు. ఎ.పి విషయంలో సానుకూల చర్చలు తీసుకునే ఉద్దేశమే బిజెపికి లేదని దీంతో మరోసారి స్పష్టమైంది. మూడు ప్రాంతీయ పార్టీలూ ఏదో రూపంలో బిజెపి వ్యూహాలకే ఊతమిస్తున్న తీరును సిపిఎం గట్టిగానే విమర్శిం చింది. కొత్త పార్టీగా వచ్చిన వైఎస్ఆర్టిపి అధ్యక్షురాలు షర్మిల కూడా తెలంగాణలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇకపోతే ఎపిలో బిజెపిని బలోపేతం చేసే దిశగా చేస్తున్న యాత్నాల్లో భాగంగా మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిని చేర్చుకున్నారు. బిజెపి ఆశించినట్టు ప్రముఖులెవరూ ఆ పార్టీలో చేరింది లేదు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాత్రం చేరారు గాని ఆయన వల్ల ఒరిగేది లేదని బిజెపి నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. పోలవరం నిర్మాణం పూర్తి చేయించి, విశాఖ ఉక్కును అమ్మకుండా ఉంటే బిజెపికి కలసి వచ్చేది. చెప్పుకునేందుకు ఈ రెండు అంశాలు ఉండేవి. కానీ ఇప్పుడు అలాంటి ప్రయత్నాఉల చేయకుండా పోలవరం భవిష్యత్ను ప్రశ్నార్థకం చేశారు.

## మరో పోరాటానికి కోటంరెడ్డి



నెల్లూరు, ఏప్రిల్ 10, వదలా బొమ్మాళీ నిన్నొదలా...అన్నట్లు వైసీపీ ప్రభుత్వాన్ని వదిలేదే లేదు అంటున్నారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. క్రాస్ ఓటింగ్కు పాల్పడ్డారంటూ వైసీపీ అధిష్టానం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా చేయనంతగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పటికే జలదీక్ష పేరుతో వైసీపీ నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి పెట్టిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరో పోరాటానికి శ్రీకారం చుడుతున్నారు. బారాషాహీద్ దర్గాకు రూ.15కోట్లు మంజూరు చేసి నేటికీ నిధులు విడుదల చేయకపోవడంపై నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మత పెద్దలు, మౌజాంలు మైనార్టీలను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. పోస్ట్ కార్డులు, వాట్సప్, ఎస్ఎంఎస్ల ద్వారా పోరాటం చేయాలని అందుకు అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇప్పుడు ఈ పేరు ఆంధ్రప్రదేశ్లో తెలియని వారు ఉండరు. ఒకప్పుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికే పరిమితమైన ఆయనను ఇప్పుడు ఏకంగా రాష్ట్ర నాయకుడిని చేసేసింది వైసీపీ. వైసీపీ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని ఆరోపిస్తూ ఒక్కసారిగా వార్తల్లోకెక్కిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అప్పటి నుంచి నిత్యం వార్తల్లోనే నిలుస్తున్నారు. వైసీపీలోనే ఉంటూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్వపక్షంలో విపక్షంగా తయారయ్యారు. అసెంబ్లీలో ప్రతిపక్షంగా మారి ప్రభుత్వానికి ఏకుమేకై కూర్చున్నారు. అసెంబ్లీలో ప్రభుత్వంపై తిరుగుబాటుకు దిగడంతో ఆ సెషన్ అంతా సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మాక్ అసెంబ్లీ నిర్వహించి మరోసారి వార్తల్లో నిలిచారు. అనంతరం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటేశారంటూ వైసీపీ ఆరోపించింది. ఈ మేరకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితోపాటు నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. ఎప్పుడైతే సస్పెండ్ చేసిందో అప్పటి నుంచి వైసీపీపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు. నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల మధ్యలోకి వెళ్తున్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరో పోరాటానికి సిద్ధమయ్యారు. భారతదేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన బారాషాహిద్ దర్గా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయిస్తూ జీవో విడుదల చేసి ఇప్పటికి 9 నెలలైనా నిధులను మాత్రం మంజూరు చేయకపోవడంతో ఆయన పోరాట పంథాను ఎంచుకున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన సంతకానికే విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ నెల్లూరు జిల్లాలోని ప్రతి మసీదుకు వెళ్లి మత పెద్దలు మౌజాంలు, ఇతర మైనార్టీ నేతలతో ఆయన సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. బారాషాహీద్ దర్గాకు మంజూరైన నిధులు, వాస్తవ పరిస్థితి ఇంతవరకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వకపోవడం వల్ల విడుదల చేయలేదని, వారికి వివరించి వారి మద్దతును కూడగట్టే ప్రయత్నాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేస్తున్నారునెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోని అన్ని మసీదుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్ట్ కార్డులు, ఎస్ఎంఎస్లు వాట్సాప్ రూపంలో నిరసన తెలియజేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మైనార్టీలను పెద్ద ఎత్తున కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే నెల్లూరు జిల్లాలో బారాషాహిద్ దర్గాతో ప్రతి ఒక్కరికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన దర్గాకు నిధులు విడుదల చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాన్ని తెలియజేయడమే లక్ష్యంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అడుగులు పడుతున్నాయి. ఈ పోరాటంతో నైనా ముఖ్యమంత్రి సంతకానికి విలువనిస్తూ బారాషాహిద్ దర్గాకు నిధులు మంజూరవుతాయని మైనార్టీలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కోటంరెడ్డి అడుగులు మాత్రం వైసీపీకి పెద్ద సవాల్గా మారుతోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. నెల్లూరు రూరల్ పరిధిలో పొట్టేపాల్లెం కలుజు రిపేర్లు కోసం నిరసన తెలుపుతూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇటీవలే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జలదీక్షకు పిలుపునిచ్చారు. దీక్ష చేపట్టేందుకు సిద్ధమవుతుండగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అంతేకాదు దీక్ష చేపట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను సైతం పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. జలదీక్ష జరగకుండా పోలీసులు అడ్డుకుంటే అడ్డుకున్నారు కానీ వ్యూహాత్మకంగా అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టడంలో మాత్రం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. టీడీపీ, జనసేన, కాంగ్రెస్, ఇండియన్ నేషనల్ లీగ్, వామపక్షాలనేతలు తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. అన్ని రాజకీయ పక్షాల నేతల అడుగులు నెల్లూరులో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాసం వైపు పడటం అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడలేదన్న విషయం తెలిసిందే.

## వామ్మో ఐస్ క్రీమ్

ఇక్కడ ఐస్ క్రీం తింటే అనారోగ్యం పాలే

ఆరోగ్యం పై తల్లిదండ్రులు పిల్లలు గగ్గోలు

కానరాని పర్యవేక్షణ అధికారులు

అల్లూరి సీతారామరాజు ఐస్ క్రీమ్ అంటే తినని వారు ఉండరు చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ఈ చల్లటి పదార్థాన్ని తినేందుకు తెగ ఆసక్తి చూపిస్తుంటారు అలాగే విందు వినోదాల్లో శుభకార్యాల్లో అందరూ తింటుంటారు అంతలా ఇష్టపడే ఈ ఐస్ క్రీములు తినాలంటే ఇప్పుడూ ఒకటికి పది సార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు, పిల్లలు అంటున్నారు వివరాలు ఇలా ఉన్నాయి అరకులోయ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఆర్ అండ్ బి కు వెళ్లే రోడ్డు పక్కన స్టార్ అన్నపూర్ణ నిర్వాహకుడు కాలం చెల్లిన పూర్తిగా పాడైన ఐస్ క్రీం,కోన్ లు విక్రయాలు కొనసాగిస్తున్నారు ఇప్పుడు వాటిని తిన్నవారి పరిస్థితి ఏంటన్న దానిపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది ఎప్పటికప్పుడు వీటిపై కన్నెయ్యాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం వల్లే కాలం చెల్లిన ఐస్ క్రీములు,కోన్లు విక్రయాలు జోరందుకున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి దానికీ తోడు అధిక రేట్లకు విక్రయిస్తున్నారనే విమర్శలు



బలంగా వినిపిస్తున్నాయి ముఖ్యంగా చిన్నపిల్లలు కాలం చెల్లిన ఐస్ క్రీములు తినడం వలన ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతు న్నాయని భయాందోళనకు గురౌతున్నారు దీంతో ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైన సంబంధింత అధికారులు స్పందించి కాలం చెల్లిన, ఐస్ క్రీమ్ లపై నిఘా ఉంచాలని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే బారి మూల్యం చెల్లించాల్సి వస్తోందని స్థానిక ప్రజలు తల్లిదండ్రులు,పిల్లలు కోరుతున్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల దోపిడీ

మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీని వాస్ విమర్శ

గాజువాక గడచిన నాలుగు సంవత్సరాలుగా ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలను పెంచి ఈ రాష్ట్ర ప్రజలపై 56 వేల కోట్ల రూపాయలు ఆర్థిక భారం మోపి.. ప్రజల సొమ్ము దోపిడి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గాజువాక నియోజవర్గం మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఈరోజు రాష్ట్ర పార్టీ ఆదేశాలు పురస్కరించుకొని కొత్త గాజువాక జంక్షన్ లో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని వైసిపి ప్రభుత్వం తీరును తప్పు పట్టారు పట్టారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రజల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న బేషరతుగా పెంచిన విద్యుత్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ప్రజలందరూ సైకో పోవాలి సైకిల్ రావాలని. ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు. గౌరవ శాసనసభ్యులు మంత్రులలో తన స్థాయి మరిచి గోడకు స్టిక్కర్లు అంటించి స్థాయికి దిగజార్చారని అన్నారు.

## రూ 2.25 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

బద్వేలు గోపవరం మండలంలో 2.25 కోట్ల రూపాయలు విలువ చేసే అభివృద్ధి పనులను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యము వ్యవసాయము రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు ప్రతి పేదవాడు తమ పిల్లలను బడికి పంపించి బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకు రావాలని ఆశపడతారని వారి ఆశ తీర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు విద్యా విధానంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రవేట్ దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ డాక్టర్ విధానం వల్ల ఇంటింటికి వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు ఆర్.బి.కెల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ఎరువులు మందులు అందించడం చేస్తున్నట్లు తెలిపారు సంక్షేమము అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు లాంటివని ఆయన పేర్కొన్నారు ప్రజల వద్దకే పాలన అందించాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలకు దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేసి పక్కా భవనాలు నిర్మించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి మండల కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి సచివాలయ కన్వీనర్ పుల్లయ్య సింగల్ విండో అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షురాలు గోపవరం సరస్వతి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు సాంబశివారెడ్డి హరికృష్ణ రెడ్డి కొండారెడ్డి గోవిందరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

## నెల రోజుల్లో మెగా జాబ్ క్యాలండర్ ప్రకటించకుంటే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్థాం

## బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.బైరెడ్డి శబరి

నంద్యాల ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని, నాలుగేళ్లు గా ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీచేయకుండా మోసం చేస్తున్నారని, మెగా జాబ్ క్యాలెండర్ నెల రోజుల్లో ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేపట్టకుంటే బిజెవైఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామని బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. బైరెడ్డి శబరి హెచ్చరించారు.సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు అన్నా ఓ జగనన్నా ఎక్కడన్నా మా జాబ్ లు అంటూ బిజెవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగులు ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. బైరెడ్డి శబరి మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 2.35 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వ లెక్కలే తెలుపుతున్నాయని అన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి ఓట్లు దండుకొని ముఖ్యమంత్రి అయ్యి నాలుగేళ్లు గడుస్తున్నా హామీ నెరవేర్చలేదని, వాలంటీర్ జాబ్ తో నెలకు ఐదు వేల రూపాయలతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు.మెగా డిఎస్సీ ఏమైనదని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న జగన్ హామీ ఎందుకు అమలు చేయలేదని ఆమె నిలదీశారు. మెగా జాబ్ మేళాలతో నిరుద్యోగ యువతను జగన్ ప్రభుత్వం మభ్యపెడుతోందని విమర్శించారు.ఉన్నత చదువులు చదివి అటు ఇళ్ల వద్ద పనులు చేసుకోలేక ఇటు ఉద్యోగం లేక నిరుద్యోగులు మానసికంగా కుంగిపోతున్నారని, ప్రభుత్వం మద్యం షాపులు, చికెన్, మటన్ దుకాణాలలో ఉద్యోగం చేయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిరుద్యోగ యువత ఆవేశం, ఆగ్రహానికి గురిఅ వుతున్నారు, వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వంను కుప్ప కూల్చేందుకు సిద్ధంగా ఉన్నారని అందుకు ఉదాహరణ ఇటీవల రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎన్నికలే నిదర్శనం అని బైరెడ్డి శభరి అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజె వైఎం నంద్యాల జిల్లా అధ్యక్షులు చైతన్య కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు, కార్యదర్సులు మహేష్, మనోజ్, చంద్రపాల్ నాయుడు, రాష్ట్ర సభ్యులు వెంకట్ తో పాటూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందజేశారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలవద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీరా రెడ్డి ఐపిఎస్

- పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు.
- మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు పాల్పడినా వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ





నంద్యాల ఏప్రిల్ 10 ,జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి నంద్యాల పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎస్పిజి స్కూల్ ,గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్,గెలివి స్కూల్,నెరవాటి ఇంగ్లిష్ మీడియం స్కూల్,మున్సిపల్ హైస్కూల్ ఎన్జీవోస్ కాలనీ నంద్యాల మొదలగు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేసి సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీరారెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా 125 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అన్నీ పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు తీసుకున్నామని,పరీక్ష కేంద్రంలోకి వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని,పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా పరీక్ష జరిగే కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండా పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్/ ప్రింటింగ్ సెంటర్లు ముగించివేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను నియమించామని, కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామని, విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు పాల్పడిన, అలాంటి వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి ఐపిఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎద్దైనా పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9154987020,9154980852 కు సమాచారం అందించాలని ఎస్పీ శ్రీ కె.రఘువీరా రెడ్డి ఐపిఎస్ తెలిపారు

# గిరిజనుల మనోభావాలు దెబ్బతీయాలని చుస్తే పతనం తప్పదు: ఎరుకల హక్కుల పోరాట సమితి హేచ్చరిక

కర్నూలు కలెక్టరు కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ ఎరుకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా నుద్దేశించి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోపాలు,జిల్లా అధ్యక్షులు ఎరుకల వీరేష్, ప్రధాన కార్యదర్శి కావేటి మద్దిలేటి లు మాట్లాడుతూ గత నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుట కొరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు పంపడం జరిగినది ఆనాటి నుండి ఈనాటి వరకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్నారని సారంగా రిపోర్ట్ ఇవ్వడం ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమైన చర్య అని దీని ఆంధ్రప్రదేశ్ ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు పార్లమెంటులో వైయస్సార్సీపి ఎంపీలను గిరిజనుల పక్షాన నిలబడాలని బిల్లును వెనక్కి పంపాలని లేనిపక్షంలో 2024 ఎలక్షన్లలో ఎవరైతే గిరిజన పక్షాన నిలబడతారో వారికి గిరిజన సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని హెచ్చరిస్తున్నాం గత పది సంవత్సరాలలో గిరిజనులు వైయస్సార్సీపీ పక్షాన నిలబడి ఏడు మంది మంది ఎమ్మెల్యేలను ఒక ఎంపీ ను గెలిపించి మరియు మైదాన ప్రాంతంలో వైయస్సార్సీపీ ఎమ్మెల్యేలను గెలిపించడానికి ఎంపీలను గెలిపించడానికి గిరిజన ఎస్టీ సెల్ ఎంతో కృషి చేసినది ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి ఇప్పటికైనా గిరిజన ద్రోహిగా కాకుండా గిరిజనుల పక్షాన నిలబడతారని అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకుంటారని కోరుతున్నాము

# శ్రీ నరసింహ స్వామి రాజగోపురంలకు విరాళాలు

కౌతాళం శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు కంబలపాడు ( క్రిష్ణగిరి మండలం) వాస్తవ్యులు సద్దాల లక్షయ్య ఉ సన్స్ ఖీబ.1,00,011/- విరాళంగా ఆలయ అధికారులు కు అందజేశారు. మరియు శాశ్వత అన్నదాన కార్యక్రమాలకు గుంతకల్ వాస్తవ్యులు వీరేష్ కుమార్ బాబు 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్ మరియు శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, నాగరాజ్ స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి నూతన కమిటీలు

మదనపల్లె రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని... ఆ పార్టీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.... రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేసి... 6 సూత్రాల పథకాలను ప్రవేశపెడతామని వెల్లడించారు. నియోజకవర్గాల్లో ఉన్న పాత కమిటీలను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తామని,రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వేల ద్వారా తెలుస్తోందన్నారు.బీజేపీ మత విద్వేషాలతో కూడిన విభజన రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వపాలన చేస్తున్నారని మండిపడ్డారు.

# ఏపీలో రహదారులు నరకాన్ని తలపిస్తున్నాయ్..

## ఏపీ రోడ్లపై బీజేపీ ఎంపీ సోయం బాపురావు షాకింగ్ కామెంట్స్

అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్లో ఏంటీ.. రహదారులు ఇంత అధ్వానంగా ఉన్నాయి. 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు.. మూడున్నర గంటలు పట్టింది. మా రాష్ట్రం వెనుకబడింది అనుకున్నాను. కానీ.. తీరా చూస్తే ఇక్కడ మరీ అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి" అంటూ ఆంధ్రప్రదేశ్ రహదారులపై ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని.. పాడేరు వాసులను తలచుకుంటుంటే జాలేస్తోందంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జనజాతి సురక్ష మంచ్ నిర్వహించిన ర్యాలీకి ఎంపీ సోయం బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాపురావు మీడియాతో మాట్లాడుతూ.. 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు మూడున్నర గంటల సమయం పట్టిందంటూ పేర్కొన్నారు. మా రాష్ట్రం తెలంగాణ వెనకబడి ఉందని అనుకున్నానని కానీ, ఇక్కడి పరిస్థితులు మరీ అధ్వానంగా ఉన్నాయంటూ తెలిపారు. ఏపీ రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని.. పాడేరు వాసులు విశాఖపట్టణం ఎలా వెళ్తున్నారో అర్థం కావడం లేదంటూ పేర్కొన్నారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా జిల్లా కేంద్రాలు అభివృద్ధి చెందకపోవడం దారుణమంటూ సోయం పేర్కొన్నారు. కొన్ని కొండ గ్రామాల్లో ఇంకా చదువుకోని వారు ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతోందని.. ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటూ సోయం బాపురావు కోరారు.

# అల్లు అర్జున్ మెగా హీరో కాదా..?




మెగాస్టార్ ఫ్యామిలీ నుంచి హీరోలుగా వచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. చిరంజీవి సతీమణి సురేఖ మేనల్లుడు.. నిర్మాత అల్లు అరవింద్ తనయుడు అల్లు అర్జున్ చిన్నప్పటి నుంచి డాన్స్ మీద ఆసక్తి కనబరిచాడు. చిరంజీవి డాడీ సినిమాలో ఒక చిన్న పాత్రలో కూడా కనిపించాడు అల్లు అర్జున్. గంగోత్రితో హీరో గా మారిన అల్లు అర్జున్ అప్పటి నుంచి సినిమా సినిమాకు తన ఫుల్ ఎఫర్ట్ తో విజయాలు అందుకుంటూ వచ్చాడు. మొదట మెగా ఫ్యామిలీ హీరోగానే ప్రమోట్ చేయబడ్డ అల్లు అర్జున్ ఆ తర్వాత తన కష్టంతో తన పనితనంతో సొంత అభిమానులను ఏర్పరచుకున్నాడు.మెగా ఫ్యాన్స్ కూడా అల్లు అర్జున్ కి సపోర్ట్ చేస్తూ వచ్చారు. మెగాస్టారే తన స్ఫూర్తి అంటూ ఎప్పుడూ చిరు మీద తన అభిమానాన్ని చాటుతూ వచ్చాడు అల్లు అర్జున్. అయితే ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ గురించి చెప్పను బ్రదర్ అన్న ఇష్యూ జరిగిందో అక్కడే మెగా ఫ్యాన్స్ పవర్ స్టార్ ఫ్యాన్స్ తో అల్లు అర్జున్ కి ఒక నెగిటివిటీ వచ్చింది.తను అన్న వెర్షన్ ని తప్పుగా అర్థం చేసుకున్న ఫ్యాన్స్ అతన్ని టార్గెట్ చేస్తూ వచ్చారు. అయినా కూడా అల్లు అర్జున్ తన సినిమాలతో సత్తా చాటుతూ వచ్చాడు. ఫైనల్ గా అల్లు అర్జున్ స్టార్ గా ఎదిగిన తర్వాత అల్లు అర్జున్ తనకంటూ సొంత ఆర్మీ ఉందని ప్రకటించుకున్నాడు.గంగోత్రి సినిమా టైం లో నువ్వు హీరోవా అన్న వారి దగ్గర నుంచే యెస్ హీరో అంటే తనే అనేలా పేరు తెచ్చుకున్నాడు. ఒక హీరోగా ఇంతకంటే సాధించేది మరోటి ఉండదు. స్టార్స్ మధ్య పోటీని తట్టుకుంటూ తన కథల ఎంపికలతో.. సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర తన స్టామినా చూపిస్తున్నాడు అల్లు అర్జున్. ఫ్యాన్స్ మధ్య గొడవలు ఎప్పుడూ ఉండేవే.. కానీ ఇప్పటికీ మెగాస్టార్ అన్నా సరే.. మెగా హీరోలు అన్నా సరే తన అభిమానం చూపిస్తూనే ఉంటాడు అల్లు అర్జున్.




# రావణాసుర ఫస్ట్ డే కలెక్షన్స్!

మాస్ మహారాజ్ రవితేజ తాజాగా సుదీర్ వర్మ దర్శకత్వంలో చేసిన రావణాసుర మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన సంగతి విదితమే. డిఫరెంట్ కాన్సెప్ట్ తో కంప్లీట్ యాంటీ షేడ్స్ ఉన్న పాత్రలో రవితేజ ఈ సినిమాలో నటించాడు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ థియేటర్స్ లో ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటుంది. రవితేజ కెరియర్ లో డిఫరెంట్ సబ్జెక్ట్ తో వచ్చి ప్రేక్షకులని మెప్పించిన చిత్రంగా రావణాసుర నిలిచింది అని



చెబుతున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ కమర్షియల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఈ మూవీని ప్రేక్షకులకి అందించారు. ఇక మూవీలో ఏకంగా ఐదు మంది హీరోయిన్స్ ఉండటం విశేషం.అయితే ఒక్క అనూ ఇమ్మాన్యుయేల్ తో మాత్రమే రవితేజకి లవ్ ట్రాక్ ఉంటుంది. మిగిలిన పాత్రలు అన్ని కూడా కథలో భాగంగానే వస్తూ ఉంటాయి. ఇదిలా ఉంటే ధమాకా వాల్తేర్ వీరయ్య సినిమాలతో వరుస విజయాలతో ఖాతాలో వేసుకున్న రవితేజ రావణాసుర మూవీతో మరో హిట్ కొట్టాలని భావించారు. ఇదిలా ఉంటే ఈ మూవీ భారీ అంచనాల మధ్యనే రిలీజ్ అయ్యింది. ఇక ఫస్ట్ డే హిట్ టాక్ ని సొంతం చేసుకుంది. ఇక ఈ మూవీ కలెక్షన్స్ పరంగా చూసుకుంటే మొదటి రోజు పర్వాలేదనే విధంగానే ఉన్నాయి.

నైజాం: 1.64 కోట్లుసీడెడ్: 70 లక్షలుయూఏ: 61 లక్షలుతూర్పు గోదావరి: 30 లక్షలుపశ్చిమ గోదావరి: 21 లక్షలుగుంటూరుతీ: 45 లక్షలుకృష్ణ: 23 లక్షలునెల్లూరు: 15 లక్షలుఆంధ్ర తెలంగాణ మొత్తం:- 4.29 కోట్లు (6.70 కోట్ల గ్రాస్)కర్ణాటక రెస్ట్ ఆఫ్ ఇండియా ? 0.26 కోట్లుఓవర్సీస్ ? 0.30 కోట్లుప్రపంచ వ్యాప్తంగా టోటల్ కలెక్షన్? 4.85 కోట్లు (7.85 కోట్ల గ్రాస్)ఈ మూవీపై ఇప్పటి ఏకంగా 22.20 కోట్ల బిజినెస్ జరిగింది. ఇక 23 కోట్ల బ్రేక్ ఎవెన్ టార్గెట్ తో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. మొదటి రోజు 4.85 కోట్ల షేర్ ని రాబట్టింది. ఇంకా క్లీన్ హిట్ గా నిలబడాలంటే 18.15 కోట్ల షేర్ రాబట్టాలి. వీకెండ్ రెండు రోజులు కలెక్షన్స్ భాగానే వచ్చే అవకాశాలు ఉన్నాయి. లాంగ్ రన్ లో మూవీ ఎంత వరకు నిలబడుతుంది అనేది చూడాలి.

# 'థాంక్స్ హైదరాబాద్'.. కోహ్లి రికార్డు బద్దలు



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్ హైదరాబాద్ అభిమానులకు థ్యాంక్స్ చెప్పాడు. ఆదివారం ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చి ఆఖరి వరకు నిలిచి 66 బంతుల్లో 99 పరుగులు చేసిన ధావన్ ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి.ఒకవైపు సహచరులు వెనుదిరుగుతున్నా తాను మాత్రం ఒంటరిపోరాటం చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు.ఈ క్రమంలో ఒక్క పరుగు దూరంలో సెంచరీ మార్క్‌కు దూరమైనప్పటికి కెరీర్‌లోనే బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా 88 పరుగుల వద్ద పంజాబ్ తొమ్మిదో వికెట్ కోల్పోయాకా ధావన్.. ఆఖరి నెంబర్ బ్యాటర్‌తో కలిసి పదో వికెట్‌కు 55 పరుగులు అజేయంగా జోడించి చరిత్ర సృష్టించాడు.ఇక ఎస్ఆర్‌హెచ్‌పై 99 పరుగుల ఇన్నింగ్స్‌తో ధావన్ కోహ్లి రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు సాధించిన టీమిండియా ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు కోహ్లి ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు 50 సార్లు చేయగా.. తాజాగా ధావన్ కోహ్లి రికార్డును బద్దలుకొట్టి 51వ ఫిఫ్టీ ప్లస్ స్కోరు సాధించాడు.కాగా కోహ్లి 50- ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు చేయడానికి 216 ఇన్నింగ్స్‌లు తీసుకోగా.. ధావన్ మాత్రం 206 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ నమోదు చేశాడు. ఇక తొలి స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఉన్నాడు. వార్నర్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో 60 సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు సాధించాడు.ఇక తొలి ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం ధావన్ మాట్లాడుతూ.. "హైదరాబాద్ ప్రజలు నన్ను ఇంకా గుర్తుపెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది నా కెరీర్‌లోనే బెస్ట్ ఇన్నింగ్స్ అనుకుంటున్నా. ఒకవైపు వికెట్లు పడుతుండడంతో ఒకదశలో ఒత్తిడి అనిపించింది. కానీ ఏమైనా సరే చివరి వరకు నిలబడాలనుకున్నా.. అందుకే వికెట్ కాపాడుకుంటూ జాగ్రత్తగా ఆడాను. సెంచరీ మార్క్ మిస్ అవడం కంటే ఒక గొప్ప ఇన్నింగ్స్ ఆడానన్న సంతోషం ఎక్కువగా ఉంది." అంటూ చెప్పుకొచ్చాడు.

# ఓర్లియాన్ మాస్టర్స్ టోర్నీ విజేత ప్రియాన్ను

భారత బ్యాడ్మింటన్ యువతార, ప్రపంచ 58వ ర్యాంకర్ ప్రియాన్ను రజావత్ తన కెరీర్‌లోనే గొప్ప విజయం సాధించాడు. ఫ్రాన్స్‌లో ఆదివారం ముగిసిన ఓర్లియాన్ మాస్టర్స్ టోర్నీలో పురుషుల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచాడు.మధ్యప్రదేశ్‌కు చెందిన 21 ఏళ్ల ప్రియాన్ను 68 నిమిషాలపాటు జరిగిన ఫైనల్లో 21–15, 19–21, 21–16తో ప్రపంచ 49వ ర్యాంకర్ మాగ్నస్ జొహాన్సన్ (డెన్మార్క్)పై గెలిచాడు. ప్రియాన్నుకు 18,000 డాలర్ల (రూ. 14 లక్షల 73 వేలు) ప్రైజ్‌మనీ, 7000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**